# ఎస్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన　　　　　　　　　　　　　　　　　　తేదీ.27-07-2024.

## కళాశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్.టి.ఆర్.జిల్లా పోలీసులు.

సమాజంలో వివిధ రకాల నేరాలు జరుగుతూ ఉంటాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మరియు యువతకు సోషల్ మీడియా మరియు సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్., ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఏ.సి.పి. తేజేశ్వరరావు పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్లు పి.శ్రీనివాస్, డి.ప్రసాద్ మరియు నున్న ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ ల ఆధ్వర్యంలో ఈ రోజు నున్న పాయకాపురం లోని ఆదిత్య డిగ్రీ కళాశాల నందు విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ క్రైమ్ మరియు సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ.... సైబర్ నేరం అంటే ఏమిటి? సైబర్ నేరాలు ఏ విధంగా ఉంటాయి? సైబర్ నేరానికి గురికాకుండా ఉండాలంటే ఏ ఏ జాగత్తలు తీసుకోవాలి? నేరం జరిగిన పక్షంలో ఏ విధంగా ఫిర్యాదు చెయ్యాలి? ఫిర్యాదు సమయంలో దర్యాప్తు అధికారులకి సమర్పించాల్సిన ఆధారాలు ఏమిటి వాటిని ఎలా సేకరించాలి? వంటి విషయాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, సైబర్ నేరాలకి గురికాకుండా ఉండాలంటే ఏవిధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలి, ఒక వేళ సైబర్ నేరానికి గురైతే ఏవిధంగా స్మార్ట్‌ఫోన్‌ను తెలివిగా ఉపయోగిస్తే క్షణాల్లో ఏ సమాచారమైనా అరచేతిలో అందుబాటులో ఉంటుందని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అంతేవేగంగా కష్టాల్లో పడతామన్నారు. ఏ యాప్‌లో ఏముందో పరిశీలించి జాగ్రత్తలు పాటించాలన్నారు.

సైబర్ నేరాలు అనేవి ఆన్ లైన్ లో గేమ్స్ , ఆన్ లైన్ లోన్స్ , క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం, పార్ట్ టైం జాబ్స్ అంటూ వాట్స్ యాప్ ద్వారా, ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రాం, ట్విట్టర్, టెలిగ్రాం మొదలైన యాప్ ల ద్వారా ఫేక్ ఐ.డి.లు, మెసేజ్ రూపంలో వచ్చే లింకులు, బ్యాంక్ కే.వై.సి. అప్ డేట్, ఓ.ఎల్.ఎక్స్. ద్వారా ఆర్మీ అధికారులము అని చెప్పి తక్కువ రేట్ కు వస్తువులు అమ్ముతున్నట్లు చూపించడం ద్వారా, డిల్లీ, ముంబాయి పోలిసులము అని చెప్పి తప్పుడు కాల్స్ చేయడం ద్వారా, కస్టమర్ కేర్ ద్వారా వచ్చే కాల్స్ మరియు మెసేజ్ ల ద్వారా ఏ విధంగా సైబర్ నేరాల భారిన పడతారు అనే విషయాలపై విద్యార్థులకు పూర్తిగా అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా సైబర్ నేరాల బారిన

పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చిన్న చిన్న వీడియోల రూపంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి విద్యార్థినీ విద్యార్థులతో కూలంకుషంగా వివరించి అవగాహన కల్పించడం జరిగింది.

ఎవరైనా నగదు మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్‌కు ఫోన్ చేయాలన్నారు మరియు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ https://cybercrime.gov.in/ ద్వారా సైబర్ నేరాలపై ఫిర్యాదు చెయ్యవచ్చునని తెలియజేసారు.